

ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం

6

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 263 మంగళవారం 13 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

## 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**

హైదరాబాద్,**జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేమిగతా 2లో...





# జలవివాదాలకు రిట్ వద్దు

## తెలంగాణ సర్కారుకు సుప్రీం షాక్

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు**

**తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం**

**పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**
పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. మిగతా 2లో...



# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

**సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు**

**నిర్ణీత సమయానికి నింగికెగిరిన పీఎస్ఎల్వీ-- సీ62**

**రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం**

**శ్రీహరికోట జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-- సీ62 రాకెట్ నింగికెగిరింది.మిగతా 2లో...

# పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు

**సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష**

**చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి**




అమరావతి, **జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**
పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి మిగతా 2లో...



2లో.

# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

**మారనున్న పీఎంవో చిరునామా**

రాయ్‌సీనా హిల్స్ వద్ద సిద్ధమైన ప్రధాని కొత్త కార్యాలయం

'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం

ఈ నెల 14 తర్వాత పీఎంవో తరలింపు ఉంటుందని అంచనా

స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి సౌత్ బ్లాక్ నుంచి మారనున్న పీఎంవో

మ్యూజియంగా మారనున్న ప్రస్తుత నార్త్, సౌత్ బ్లాక్‌లు

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

**ప్రభుత్వ ఉద్యోగుల డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు**

**పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తింపు**




**జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**
జనవరి నెల వేతనంతో పాటు పెరిగిన డీఏ చెల్లించనున్న ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం కరవు భత్యాన్ని (డీఏ) పెంచుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పెరిగిన డీఏ 2024 జులై 1వ తేదీ నుంచి వర్తిస్తుంది. జనవరి నెల జీతంతో పాటు పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుందిమిగతా 2లో...

# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం

**భూములు అమ్మి డబ్బులు జమచేసుకునే ఆలోచన లేదు**

**కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి పొంగులేటి శంకుస్థాపన**



హైదరాబాద్, **జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** : తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్‌లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. మిగతా 2లో...

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

## భారత క్రీడా రంగంలో భారీ సంస్కరణలు...

క్రీడా సంఘాల పాలనపై కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ

పాలకవర్గాల్లో కనీసం నలుగురు మాజీ క్రీడాకారులకు తప్పనిసరిగా చోటు

క్రీడాకారుల కోటాలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పన

ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా జాతీయ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్

ఆరు నెలల్లోగా కొత్త నిబంధనలకు అనుగుణంగా బై-లాస్ మార్చుకోవాలని ఆదేశం



2లో.

# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

## మారనున్న పీఎంవో చిరునామా

### 'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం

**ఢిల్లీ జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**



భారత ప్రధాని కార్యాలయం (పీఎంవో) చిరునామా త్వరలో మారనుంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అత్యాధునిక కార్యాలయ భవన సముదాయంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి 14 తర్వాత, మకర సంక్రాంతి అనంతరం ఆయన కొత్త కార్యాలయంలోకి ప్రవేశించవచ్చని ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచే పీఎంవో కార్యకలాపాలు సాగుతుండగా, 78 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ కార్యాలయం వేరే చోటుకు మారుతుండటం చారిత్రక ప్రాధాన్యం సంతరించుకుంది.రాయ్‌సీనా హిల్స్‌కు సమీపంలో, దారా షికో రోడ్డులో నిర్మించిన ఈ కొత్త భవన సముదాయానికి 'సేవా తీర్థ అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉన్నాయి. 'సేవా తీర్థ్-1'ను పీఎంవో కోసం, 'సేవా తీర్థ్-2'ను కేబినెట్ సెక్రటేరియట్ కోసం, 'సేవా తీర్థ్-3'ను జాతీయ భద్రతా మండలి కోసం కేటాయించారు. ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే కొత్త భవనంలోకి మారింది. ఇప్పుడు పీఎంవో కూడా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

(మొదటి పేజి తరువాయి)

18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల రాకెట్ తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ -- సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

**ఢిల్లీ జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**

భారత క్రీడా రంగ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ క్రీడా సమాఖ్యల (చీూదీం) పాలకవర్గాల్లో మాజీ క్రీడాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 'జాతీయ క్రీడా పాలన (జాతీయ క్రీడా సంస్థలు) నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 కింద ఈ కొత్త నియమాలను సోమవారం జారీ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ నిబంధనల ప్రకారం, ప్రతి జాతీయ క్రీడా సమాఖ్య జనరల్ బాడీలో 'అత్యుత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులు' (ూూవీం) కోటాలో కనీసం నలుగురికి చోటు కల్పించాలి. వీరిలో 50 శాతం, అంటే ఇద్దరు మహిళలు ఉండటం తప్పనిసరి. అదేవిధంగా, ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ కనీసం నలుగురు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని స్పష్టం చేశారు. క్రీడాకారుల ఎంపిక కోసం వారి విజయాల ఆధారంగా ఒలింపిక్స్ పతక విజేతల నుంచి జాతీయ స్థాయి విజేతల వరకు 10 అంచెల ప్రమాణాలను నిర్దేశించారు. ఈ కోటాలో స్థానం పొందాలంటే క్రీడాకారులకు కనీసం 25 ఏళ్ల వయసు ఉండాలి, వారు క్రీడల నుంచి రిటైర్ అయి కనీసం ఏడాది గడిచి ఉండాలి.క్రీడా సమాఖ్యల ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు 'జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్లను ఏర్పాటు చేయనున్నారు. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలి జైలు శిక్ష పడిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి, కమిటీలలో సభ్యులుగా ఉండటానికి అనర్హులుగా ప్రకటించారు.ఈ నిబంధనలు అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలు తమ నియమావళి (బై-లాస్) సవరించుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక పరిస్థితుల్లో ఏదైనా సమాఖ్య దరఖాస్తు చేసుకుంటే, 12 నెలల పాటు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.

# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం



కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. డబ్బే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.

హౌసింగ్ కాలనీల్లో.. 40ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు బై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్లా వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలను సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మారొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

.

2023 జులై 1వ తేదీ నుంచి గత ఏడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది.సంక్రాంతి వేళ తెలంగాణ ప్రభుత్వం రైతులకు కూడా శుభవార్తను అందించింది. సన్న వరిధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల చేసింది. వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.

తాజాగా విడుదల చేసిన నిధులతో కలిపి ఈ సీజన్‌లో ప్రభుత్వం మొత్తం రూ.1,429 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత వారి వివరాలను నమోదు చేసుకుని, మద్దతు ధరతో పాటు బోనస్ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నారు.

# జలవివాదాలకు రిట్ వద్దు

(మొదటి పేజి తరువాయి)

వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్ ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

## కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో



తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు

(మొదటి పేజి తరువాయి)

వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ

అమరావతి,జనవరి 12:: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.

-----------

## హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్-2026 పోస్టర్ విడుదల



అంతర్జాతీయ హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్- 2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

---------------

## స్వామి వివేకానందకు సిఎం చంద్రబాబు నివాళి

అమరావతి,జనవరి 12:: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళి అర్పించారు. క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. యువతకు స్వామి ప్రేరణ అన్నారు.







# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగుతున్న కొత్తకొండ వీరన్న జాతర బ్రహ్మోత్సవాలు

## నేడు మహా లింగార్చన, లక్ష బిల్వార్చన







**భీమదేవరపల్లి/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో జాతర బ్రహ్మోత్సవాలు మూడవరోజు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మూడవరోజు ప్రాతకాలం స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి యాగశాలలో నైరుతి వేదికలో వాస్తు పూజ, వాస్తు హెూమం, వాస్తుబలి కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో మండప పూజ, మహాన్యాసం మహాలింగార్చన, జ్యోతిర్లింగార్చన, బిల్వార్చన పూర్వక హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, నిత్య బలిహరణ, నైవేద్యముతో స్వామివారి అర్చన, పూజలు, అభిషేకాలు చేసారు. నేడు మహాలింగార్చన లక్ష బిల్వార్చన ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బలిహరణ కిషన్ రావు, ఆలయ అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు





**స్టేషన్ ఘన్ పూర్/జనవరి12(జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని చాగల్లు గ్రామంలో స్వాగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 వ ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు స్వాగ త్ యూత్ అధ్యక్షుడు కూన రాజు అధ్యక్షతన ఆదివారం ప్రారంభంగా సోమవారం రెండో రోజు కు చేరుకున్నాయి ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్సై వినయ్ కుమార్, ఎస్సై పిట్ట రాజేష్,స్వాగత్ యూత్ గౌరవ అధ్యక్షు డు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పీఈటీ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులను సన్మానించిన సర్పంచులు



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి12 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని తాటికొండ గ్రామంలో గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మినీ మేడారం జాతర ఏర్పాట్ల పర్యవేక్షణకు వచ్చిన ఎన్పిడిసిఎల్ డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి సారయ్య,ఏడిఈ పి రణధీర్ రెడ్డి, ఏఈ ఘన పూర్ పి శంకర్ లను సోమవారం తాటికొండ సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్, జిట్టగూడెం సర్పంచ్ బానోత్ బాలు మర్యాదపూర్వకంగా కలి సి ఘణంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఈ సారయ్య మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నిర్వ హించే మినీ మేడారం జాతరల్లో ఒకటి తాటికొండ మరియు జిట్టగూడెం సరిహద్దు ప్రాంతంలో నిర్వ హించే వేడుకల్లో వచ్చే భక్తులకు ఇబ్బంది కల్గకుం డా నిరంతరాయ సరఫరా అందించడానికి ఏర్పా ట్లు చేస్తున్నామన్నారు. గ్రామ ప్రతినిధుల సహకా రంతో జాతర ఉత్సవాలు సజావుగా సాగడానికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఏఈ టెక్నీకల్ శ్వేత,తాటికొండ సర్పంచ్ మారపాక సుజనాశ్రీనివాస్, జిట్టెగూడెం సర్పంచ్ బాలునాయక్,లైన్మెన్ డి సురేందర్ రెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ డ్యాగల సాంబరాజు,రాజేందర్ ,ప్రజా ప్రతి నిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టు బడి ఉంది

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**-విద్యుత్ సరఫరా మంజూరు కోసం ఎమ్మెల్యే కు ఎస్టిమేషన్ కాపీ అందజేత.**



**రాయపర్తి/జనవరి 12(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలో నిర్మాణాలు పూర్తి అవుతున్న జర్నలిస్టు కాలనీ (విలేకరుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు) కి విద్యుత్ సరఫరా మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి రాయపర్తి జర్నలిస్టులు పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అఫ్సర్ పాషా, గారె సందీప్ కుమార్, మహమ్మద్ ఇబ్రహీం మండల జర్నలిస్టులతో కలిసి విద్యుత్ ఎస్టిమేషన్ కాపీని అందజేశారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న 25 మంది జర్నలిస్టులకు గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. ఐదు వరుసల్లో ఉన్న జర్నలిస్టుల కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్తు లైన్ల బిగింపు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల కోసం విద్యుత్ శాఖ అధికారులు తయారుచేసిన ఎస్టిమేషన్ కాపీని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందించి తొందరగా పనులు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మత్స్య సొసైటీ చైర్మన్ వడపెల్లి రాజు



**స్టేషన్ ఘన్పూర్/జనవరి 12 ( జర్నలిస్టు వార్త ) :** మండలంలోని తాటికొండగ్రామంలో మల్లన్నగండి రిజర్వాయర్ మత్స్య సొసైటీ డైరెక్టర్ నారబోయిన మల్లేశం ఇటీవల మృతి చెందడం జరిగింది.విష యం తెలుసుకున్న మత్స్య సొసైటీ చైర్మన్ వడపెల్లి రాజు అధ్యక్షతన గండి రామారం మల్ల న్న గండి రిజర్వాయర్ మత్స్య సొసైటీ నాయకులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శిం చారు.మృతుని కుటుంబానికి అన్నివేళలా అండ గా ఉంటామని అధైర్యపడొద్దు అండగా ఉంటామ ని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నాగారం సర్పంచ్ కావటి సుధాకర్,తాటి కొండ వార్డు సభ్యుడు పందుగ నరసయ్య,మత్యసొసైటీ డైరెక్టర్లు కావటి రాజు,భాషబోయిన రాజు, ముదిరాజ్ సంఘం కులపెద్దమనుషులు నారదాస్ కుమార్,నీల వెంక టన్నర్సు,నీల కనకయ్య, భాషబోయిన కుమారస్వా మి, పందుగ సాయిలు, భాషబోయిన రమేష్, రొయ్యల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని



**వైరా/(జర్నలిస్ట్ వార్త):** గ్రామ అభి వృదే లక్ష్యంగా ముందుకు సాగుతామని తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని అన్నారు. సోమవారం నూతన సీసీ రోడ్డును శంకుస్థాపన చేసిన అనంతరం తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లడుతూ వైరా మండలంలో తాటిపూడి గ్రామంలో సి.సి రోడ్డు శంకుస్థాపన చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి నాగరాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు దుగ్గిరాల శ్రీను నారపోగు సైదులు పిడియాల వినోద్ కాంపల్లి పెద్ద నరసింహారావు తాత నిర్మల పిడియాల తిరుపతి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా



**రాయపర్తి/జనవరి 12(జర్నలిస్ట్ వార్త);**మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత దాసుబాబు కుమారుడు ఐత భగవాన్ ఇటీవల కాలంలో ఆనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూల మాల వేసి నివాళ్ళు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చేన్నబోయిన రవి, మచ్చ రమేష్,పిరని ప్రవీణ్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ పంపిణి




**వర్ధన్నపేట/జనవరి12(జర్నలిస్ట్ వార్త);**కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం యాకాంబ్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కార్యదర్శి మెరుగు స్వామి ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే స్పందించి కానా అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 20వేల విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జనగాం యాకయ్య, మండల కార్యదర్శి సట్ల సూరయ్య తదితరులు ఉన్నారు.

# బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆర్డిఓ



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి12 (జర్నలిస్ట్ వార్త ) :** చిల్పూర్ మండల కేంద్రములోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న కుటుంబ సభ్యులు సోమవారం వెంకటేశ్వరస్వామిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చ కులు పూజ నిర్వహించి, ఆర్డీవో వెంకన్న దంపతు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,జూనియర్ అసిస్టెం ట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యు లు, కృష్ణమాచార్యులు, రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎల్ ఎం ఎస్ ఈ సమావేశం

## హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ...



**తల్లాడ/జనవరి12(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంగన్వాడి ఏఎల్ఎంఎస్ఈ సమావేశం అన్నారుగూడెం 8 వ అంగన్వాడి కేంద్రం నందు సోమవారం ఉదయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడి టీచర్ల సమక్షంలో జరిపించారు, అనంతరం చిన్నపిల్లలకి అక్షరాభ్యాసాలు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ద్వారా జరిపించారు. అనంతరం కార్యక్రమాలను ఉద్దేశించి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు గర్భిణీ స్త్రీలు,చంటి పిల్లలు యోగక్షేమలతో ఉన్నారు అంటే కేవలం అంగన్వాడి కేంద్రాల పనితీరేనని,వారు నిరంతరం మాతా శిశు సంరక్షణలో ప్రత్యేక పర్యవేక్షణలలో ఉంటూ వారిని కంటికి పాపల చూసుకుంటున్నారని ఆయన అన్నారు.ఏదేమైనా మీ అంగన్వాడి కేంద్రాల పనితీరు చాలా సంతృప్తినిస్తోందని ఇదే పనితీరు భవిష్యత్తులో కూడా పోషిస్తారని,రానున్న రోజుల్లో పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కృత నిశ్చయంతో పనిచేసి గ్రామాన్ని సంపూర్ణ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికై మొదటిసారి అంగనవాడి కేంద్రానికి విచ్చేసిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు లను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఏ ఎస్ డిపిఓ నవ్య, సూపర్వైజర్ సత్యవతి,పల్లె దవాఖాన వైద్యులు గోపి,స్థానిక అంగన్వాడి సెంటర్ టీచర్ నాగమల్లేశ్వరి,క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎం లు, పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# అతివేగం వద్దు.. నిదానమే ముద్దు

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు దినేష్, స్పాట్కస్

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన



**వైరా/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** అతివేగం వద్దు నిదానమే రక్షణ అని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి. దినేష్, కె. స్పాట్కస్ అన్నారు.37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సలో భాగంగా వైరా ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ.. వాహనదారులు అతివేగంగా నడపవద్దని అతివేగం ప్రమాదకరమని అన్నారు. నిదానమే మనకు రక్షణ అని ప్రతి ఒక్క వాహనదారుడు అది గమనించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపద్దని వాహనాలు నడిపేటప్పుడు మన బాధ్యతలు మన కుటుంబం మన పిల్లలు ప్రతి ఒక్కరు మనకు గుర్తుకు రావాలని ఎందుకంటే అతివేగంగా నడిపిన మద్యం తాగి నడిపిన ఏదైనా ప్రయాణాలు జరిగితే మన మన కుటుంబం బోధన ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గం లో మారుతున్నా రాజకీయ సమీకరణలు



**నర్సంపేట/జనవరి 12(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నవి అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. రైతులను, మహిళలను, యువకులను, విద్యార్థులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందిచరిత్రలో నిలిచిపోయే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించారూ స్థానిక శాసనసభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల స్వార్ధ రాజకీయాలతో ప్రజలు పూర్తిగా విసుగు చెందారు.స్వల్ప కాలంలోనే ప్రజలలో మార్పు మొదలైనది. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు . బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా,నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాముఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ ఛైర్మెన్, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ మున్సిపల్ ఛైర్మన్,వైస్ చైర్మెన్,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,పట్టణ పార్టీ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

# కనిపించకుండా పోయి..
# శవమై కనిపించి..

**ఆరు రోజుల తర్వాత యువకుడి మృతదేహం లభ్యం**


కుళ్ళిన స్థితిలో కనిపించిన అశోక్ మృతదేహం


మృతుడు అశోక్ ఫైల్ ఫోటో

**భీమదేవరపల్లి/జనవరి12 (జర్నలిస్టు వార్త):** ఇంటి నుంచి వెళ్లిపోయిన పిట్టల అశోక్ (19) అనే యువకుడు చివరకు శవమై కనిపించాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని తండ్రి పిట్టల సురేందర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 6న అశోక్ ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. కొడుకు కనిపించడం లేదని మరుసటి రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కాగా 12 సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ధర్మారం నుంచి మంచినీళ్ల బండకు వెళ్లే రోడ్డు పక్కన గుట్ట వద్ద మృతదేహం ఉందని స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా మృతుడు ధర్మారం గ్రామానికి చెందిన అశోక్ అని గుర్తించారు. మృతదేహం కుళ్ళిన స్థితిలో ఉండడంతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను రప్పించి ఘటన స్థలంలోనే శవ పంచనామా, పోస్టుమార్టం జరిపించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు





**తల్లాడ/జనవరి12(జర్నలిస్ట్ వార్త):** లయన్స్ క్లబ్ అధ్యక్షు లు కోదూరు నాగేశ్వరరావు థమ్స సప్ కంపెనీ డీలర్ పెరికి నాగేశ్వరరావు తల్లాడ సర్పంచ్. సంతూర్ కంపెనీ డీలర్ అనుమోలు సర్వేశ్వరరావు సంయుక్తంగా సోమవారం రంగవల్లుల (ముగ్గులు) పోటీలు నిర్వహించారు. పోటీలలో52 మంది మహిళలు ఉత్సాహంగా (అమ్మలు అక్కలు చెల్లెలు) పాల్గొన్నారు. వీరిలో ప్రథమ ద్వితీయ, తృతీయ ,మూడు రంగవల్లులను ప్రకటించారు. బాలభారతి విద్యాలయం టీచర్స్ కృష్ణవేణి ,సునీత ఇద్దరు న్యాయ నిర్ణేతలుగా పాల్గొని నిర్ణయించినారు. ప్రథమ బహుమతి వేమిరెడ్డి శ్రీలత, ద్వితీయ నరాల మౌనిక, తృతీయ బహుమతి చీరాల అనూష గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, తంసప్ డీలర్ పెరికె నాగేశ్వరరావు, సంతూర్ డీలర్ అనుమోలు సర్వేశ్వరరావు , డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గురు సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నందుకు సంతోషంగా ఉంది అని సంక్రాంతి సందర్భంగా పాల్గొన్న మహిళలందరికీ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వేమిరెడ్డి నాగిరెడ్డి , వేమిరెడ్డిచిన్న కృష్ణారెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, తోట మురళి తల్లాడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. - రాయపర్తి లో 28 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**







**రాయపర్తి/జనవరి 12(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 28,03,248/- రూ. విలువైన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని అన్నారు.పేద,బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే నియోజకవర్గాన్ని 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు చేయడం జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు.అనంతరం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఊకల్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల కింద 20 లక్షల రూపాయలతో వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, వర్ధన్నపేట ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, సర్పంచ్ లు గారే సహేంద్రభిక్షపతి,గుగులోత్ స్వప్నవిజయ్,పెండ్లి మహేందర్ రెడ్డి,చిర్ర వేణు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి దాయకం స్వామి వివేకానంద జీవితం

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**





**రాయపర్తి/జనవరి 12(జర్నలిస్ట్ వార్త):**స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన చూపిన మార్గంలో అందరూ పయనించాలని అన్నారు.వివేకానంద సూక్తులు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.యువకులు స్వామి వివేకానందను మార్గదర్శకంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సత్యనారాయణ,సర్పంచ్ రాపాక పద్మబ్రహ్మ చారి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీనివాస్,గౌరవ అధ్యక్షుడు బొనగిరి సతీష్,యూత్ అద్యక్షుడు చెన్నబోయిన కుమార్,ఉపాధ్యక్షుడు కత్తి సుధాకర్,కుతాటి కృష్ణమూర్తి,కోశాధికారి కత్తి రవి,ముఖ్య సలదారులు ,బ్రహ్మ చారి,వెంకట మల్లు,శరత్,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదతో సతమతమవుతున్న ప్రజలు

**శాశ్వత పరిష్కారం కోసం సమిష్టి సమావేశం**



**నర్సంపేట/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** కోతుల ను నివారించడానికి పాత మొగ్ధుశీపురం గ్రామ పంచాయితీలో చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ననుమాస కరుణాకర్, అక్కల్చెడ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, నర్సంపేట మున్సిపాలిటీ ముగ్దుంపురం ప్రజా ప్రతినిధులు చీకటి ఓదెలు, ఉపసర్పంచ్ లు దొంతి శ్రీను, అల్వాల శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి శంషుద్దీన్ ల ఆధ్వర్యంలో సోమవారంసమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎంపికైన సర్పంచ్ ఉప సర్పంచులను , పాత మ గ్ధ శీపురం సర్పంచ్ నను మాస కర్ణకర్,ఉపసర్పంచ్ అలవాల శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు మదాసి అనిత రమేష్, జన్ను రమేష్, లక్ష్మణ చారిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, కారోబార్ కలవచర్ల సాంబయ్య, సిబ్బంది మేకల రాజు, నాంపల్లి ఐలు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహణ

**విజేతలకు బహుమతులు అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ దార రంజిత్**



**నర్సంపేట/జనవరి12 (జర్నలిస్ట్ వార్త);**నర్సంపేట నియోజకవర్గ చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ దారా రంజిత్ లు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు..ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ రంజిత్ లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళల్లో పోటీ తత్వం ఉండాలని ఆయన అన్నారు..మహిళలను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఈ సందర్భంగా వారు అన్నారు.మొదటి బహుమతి రూ.3 వేలు కుండే భవాని రెండవ బహుమతి 2 వేలు ఊరుగొండ మన్విత మూడవ బహుమతి రూ.1 వెయ్యి మరియు పాల్గొన్న మహిలందరికి కన్సోలెంట్ బహుమతులను అందించారు..ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు మచ్చిక కుమార స్వామి, వార్డు సభ్యులు దయ్యాల రాజు,సింగరబోయిన కుమారస్వామి, ఊరుగొండ సునీత,అర్ష సునీత, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, ఊరుగొండ కుమారస్వామి, మండల భాస్కర్ , కుమార్ స్వామి అయితే రామ్ మోహన్ రాజు, సంపత్, దిలీప్,రఘు, తదితరులు పాల్గొన్నారు.

# 18 న ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరుపుకోవాలి

**కూరపాటి టీడీపీ శ్రేణులకు పిలుపు**





**ఖమ్మం/జనవరి 12(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై మాట్లాడారు, అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన పట్టణంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఎక్కడ వివాదాలకు తావు లేకుండా సజావుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవాలని, భారీ అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు, పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం నగరం మొత్తం బైకు ర్యాలీ జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకే పోటీ ఉంటుందని, మన జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు , ఆదేశాలతో పోటీ చేయడం జరిగితే ఉత్సాహవంతులైన యువతకు ప్రాధాన్యత ఉంటుందని, అంతవరకు సమయంవ్వనం పాటించాలని అన్నారు, అనంతరం టిడిపి నాయకుడు షేక్ సైదా మృతి చెందిన విషయం తెలుసుకొని. నిమిషం పాటు మౌనం పాటించి సమావేశం లోనీ నాయకుల సహకారం తో కలిపి తక్షణసాయంగా 15వేల రూపాయలు సభలోనే మృతుడి భార్య ఖజా భీ కి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మందడపు సుధాకర్, అరెం వరలక్ష్మి, రామయ్య, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, నున్నా నవీన్, కన్నేటి పృధ్వీ, కూచిపూడి జై, నల్లమల రంజిత్, బ్రహ్మం, 60 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు రఘునాథపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టిడిపి సిద్ధం

## మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి తెలుగుదేశంపార్టీ సారధ్యం వహిస్తుంది -డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర/జనవరి12(జర్నలిస్ట్ వార్త):** మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో వార్డుల్లో పోటీచేయటానికి టిడిపి సిద్ధంగా వుందని, ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన అన్ని వార్డుల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా రాష్ట్ర, నాయకుల టిడిపి సన్నాహక సమావేశంలో డాక్టర్ రామనాథంమాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందని, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగావుండాలని, టిడిపి పట్ల ప్రజల్లో సానుకూలత బాగా పెరిగిందని, టిడిపి సా రాధ్యం లో మధిర మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఎన్నికలు అయ్యేంతవరకు ప్రజల్లో వుండి ఐక్యంగా పనిచేసి టీడీపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చేపార్టీలనుండి మద్దుతు తీసుకొని ప్రతిగా వారికి మద్ధతు ఇచ్చి మధిర మునిసిపాలిటీ కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని





ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు యలమంచిలి శివ, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, టిడిపి నాయకులు గద్దల ప్రకాశరావు, పాశం రామనాథం, చటారి ముసిలి, వాసిరెడ్డి ఉపేంద్ర, చిరపంజి ఆశీర్వాదం, వేల్పుల కొండ, రావూరి రంగయ్య, మేదరమెట్ల నవీన్, తుళ్లూరి శ్రీనివాసరావు, కొర్లగంటి మాధవరావు, నాగులంచ శ్రీను, యడవల్లి శ్రీధర్, పోతినేని సాయి, పోతినేని కోటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, మైనీడి జగన్మోహన్ రావు, గడ్డం రమేష్, మాచర్ల శ్రీనివాసరావు, చెన్నం స్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, ములకలపల్లి వినయ్, గడ్డం మల్లికార్జునరావు, తిరుపతి కృష్ణమూర్తి, కేశవపట్నం రామయ్య, పుట్టా భాస్కర్ రావు, బోణాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద.

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**

**సత్తుపల్లిలో జయంతి వేడుకలు. స్వచంద సేవకులకు సత్కారం.**





సత్తుపల్లి/జనవరి12(జర్నలిస్ట్ వార్త): యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్.మట్టా రాగమయిదయానంద్ అన్నారు. సోమవారం పట్టణ శివారులో గల వివేకానంద కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు.రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లక్ష్యం దిశగా కృషి చేస్తే విజయం తప్పని సరిగా వరిస్తుంది.
నిజాయితీ, ధైర్యం, నమ్మకం, శ్రమ ఉంటే విజయం తప్పక వరిస్తుందని వివేకానంధుడు చేసిన బోధనలు గుర్తు చేశారు.

**స్వచంద సేవకులకు సత్కారం.:** స్వామి వివేకానంద 164 వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) పురస్కరించుకొని రామకృష్ణ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచంద సంస్థల యువతను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. సన్మానం పొందిన వారిలో యువభారత్ శక్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు క్రాంతి కుమార్, యువసేవ సమితి నిర్వాహకులు జొన్నలగడ్డ రాజు, ఉదయ్ కుమార్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమములో జి ఆర్ మఠానికి చెందిన దేవనాద్ జి ఆర్ స్వామీజీ పాల్గొని స్కూలు కాలేజీ కరస్పాండెంట్స్ మరియు హెడ్మాస్టర్స్ తో సమావేశమై విద్యార్థులలో సృజనాత్మక తను పెంచే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, రామకృష్ణ సేవాసమితి నిర్వాహకులు చలగుళ్ల శ్రీనివాసరావు, గట్టి వాసు, చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల అప్పారావు, పసుపులేటి నాగేశ్వరరావు,నాయుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ తదితర సంస్థల ప్రతినిధులు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోడూరు ఉమాదేవి.

**పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని,**



**తల్లాడ/జనవరి12(జర్నలిస్ట్ వార్త);** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో జిల్లా పశు గుణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి, ఉప సర్పంచ్ కృష్ణా నాగలక్ష్మి రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశువులలో వస్తున్న వివిధ రకాల వ్యాధులు ప్రభలం కాకుండా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామంలో గేదలున్న వారందరూ కూడావినియోగించుకోవలసిందిగా తెలియజేశారు, అదేవిధంగా పోషక లోపు ఉన్న గేదెలకు వివిధ రకాల మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని, జే ఓ నాగరాజు, సిహెచ్ఓ చుక్కారావు, సూపర్వైజర్ శివకృష్ణ, గోపాల్ మిత్ర సత్యనారాయణ, సత్తుపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, రమేష్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబరు దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసనపెల్లి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వంగర గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్**



**భీమదేవరపల్లి/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ గజ్జల సృజన రమేష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం వంగర గ్రామంలో నాలుగవ వార్డులో మంచినీటి సమస్య తీర్చేందుకు సర్పంచ్ సొంత నిధులను కేటాయించి బోరుబావి వేయించారు. ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లోనే గ్రామ ప్రజల సమస్యలపై స్పందిస్తూ మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల మౌలిక సదుపాయాలే తన ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. వంగర గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వొల్లాల రమేష్, వార్డ్ మెంబర్లు కాల్వ అంజలి, గజ్జల రమేష్, మారం సతీష్, శ్రీరామోజు మొండయ్య, బత్తిని రజిత, రఘు నాయకుల మహేష్, గ్రామ పెద్దలు రఘు నాయకుల వెంకటరెడ్డి తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి, నల్లగోని ప్రభాకర్ గౌడ్, గజ్జల సంజీవ్, రొడ్డ అజయ్, మర్రి దేవరాజ్, కాల్వ సంపత్, బత్తిన అశోక్, బల్ల రాజేష్, బత్తిని మొండయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పట్టణంలో తుది ఓటర్ల జాబితా సిద్ధం




**వర్ధన్నపేట/జనవరి 12 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు వర్ధన్నపేట పట్టణంలోని 12 వార్డులకు సంబంధించిన వార్డుల వారీ తుది ఓటర్ల ఫొటో జాబితాను అధికారులు సిద్ధం చేశారు.ఈ తుది ఓటర్ల జాబితాను ప్రజల అవగాహనార్థం వరంగల్‌లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, వర్ధన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో, వర్ధన్నపేట పురపాలక సంఘం కార్యాలయ నోటిస్ బోర్డుపై ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు.పట్టణ ప్రజలు తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# స్వామి వివేకానందుని జీవితం

# యువతకు అత్యంత ప్రేరణాదాయకం...

## నాయుడు రాఘవరావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి...







**సత్తుపల్లి/జనవరి12(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ మరియు సత్తుపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .బీజెపి నాయకులు సత్తుపల్లి పట్టణ శివారులో ఉన్న వివేకానందస్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకు ప్రేరణాదాయకం అని స్వామి వివేకానంద బోధనలు యువతకు తారకమంత్రంగా పనిచేస్తాయని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో భరతజాతి గొప్పతనాన్ని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను, హిందూ ధర్మాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన ధీరుడు వివేకానంద అని చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక భావనలతో పెరిగారని,ఈ క్రమంలోనే పూజ్య రామకృష్ణ పరమహంస దగ్గరకు చేరి భగవంతుని దర్శించిన అనుభూతి చెందారని,రామకృష్ణ పరమహంస వివేకానంద ను చూడగానే,ఈ వ్యక్తితోనే భవిష్యత్తులో భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు వస్తాయని గ్రహించి తన విజ్ఞానాన్ని అందించడం జరిగిందని రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడు అయ్యారని,ఆ విధంగా స్వామి వివేకానంద తత్వవేత్తగా, ఆధ్యాత్మికవేత్త గా దేశానికి ఎనలేని సేవ చేసారని,వారు చూపించిన బాటలో అందరం నడుద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా,జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్,, జిల్లా నాయకులు చీకటి వసంతరావు,మేరుగు శేషగిరిరావు,సాయి సందీప్ మరియు సీనియర్ నాయకులు గట్టే. వాసు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న జాతర

# బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయండి

## రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







**భీమదేవరపల్లి/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈనెల 10న స్వామి వారి కళ్యాణం తో మొదలైన బ్రహ్మోత్సవాలు 18 వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా, పురాతన చారిత్రాత్మక, శిల్పకళా వైభవంతో విశాల ఆలయ ప్రాంగణంలో కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం విలాసిల్లుతుందని అన్నారు ప్రాకారమండపం, రాజగోపురాలతో అలరారుతూ ఈశాన్య భాగంలో పుష్కరిణి చూపరులకు విశేషంగా ఆకర్షిస్తుందన్నారు. కొండ పైభాగంలో విశేషంగా సప్తకోనేరులతో యుక్తంగా ఉండి, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉందన్నారు. కాకతీయ రుద్రేశ్వరుల కాలంనాటి 1600 ప్రాంతమున శ్రీ మల్లిఖార్జున పండితుని మనవడు కేదారి పండితునిచే శైవాగమానుసారముగా ప్రతిష్ఠింపబడినట్లు చరిత్ర చెబుతుంది అన్నారు. సమీపకొండపై స్వామివారు దక్షయాగం తదనందరం తపోవనార్థం స్వామివారు కొండపై వెలిసినారని ప్రశస్థి అని పేర్కొన్నారు. అందుకు స్వామివారి ఆలయం చుట్టూ సప్తగుండాలు (ఏడు కోనేర్లు) వెలిశాయని చరిత్ర ఉందన్నారు. 1600 ప్రాంతంలో కొంతమంది కుమ్మరులు కొండపైకి ఎడ్లబండ్లు కట్టుకొని పోయి, అక్కడ కర్రలు కొట్టుకొని చూడగా బండ్లు, ఎడ్లు కనిపించలేదట, ఇటుఅటు తిరిగి అలసి ఆ రాత్రి కొండపై నిద్రించగా, స్వామి కలలో వారికి కనిపించి నన్నీకొండపై నుండి దించి క్రింద గల ఆలయంలో ప్రతిష్టించమని ఆజ్ఞాపించగా వారు శ్రీ మల్లిఖార్జునపండితుని మనవడు కేదారి పండితునిచే ప్రతిష్టించినారని చరిత్ర ఇక్కడ ప్రాచుర్యంలో ఉందన్నారు. నాటినుండి నేటి వరకు దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవములు నవాహ్నికంగా శైవాగమోక్తంగా అతి బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయంలో మకర సంక్రాంతి సర్వదినములలో అతి పెద్ద జాతర జరుగుతుంది. ఈ జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ ఉత్సవములో సూర్యుడు ధనస్సురాశి నుండి మకరరాశిలో మారే ఈ సమయములో స్వామివారికి జరుగు ఈ బ్రహ్మత్సవములలో మకర సంక్రాంతి రోజున స్వామి వారి సర్వాలంకార నిజదర్శనం చూసిన సర్వపీడల నుండి విముక్తి అగునని శాస్త్ర ఇతోక్తి. బ్రహ్మత్సవములలో శనివారం వీరభద్ర స్వామి వారి కళ్యాణం జరిగింది. భోగి పండగ రోజున మ్రొక్కులు సమర్పించి మకరసంక్రాంతి తెల్లవారు ఝామున అనగా ఉత్తరాయణ పుణ్యకాలమందు స్వామివారిని దర్శించుకుంటారు. ప్రత్యేకంగా మకరసంక్రాంతి రోజున వందలాది ఎడ్ల బండ్లు తిరుగును. మొదట కుమ్మరుల బండ్లు తిరిగిన తర్వాత మిగితావి తిరుగును. జాతర ముగింపురోజున అగ్నిగుండములు జరుపబడును. ఇందులో వందలాదిమంది భక్తులు నడిచెదరు. దీనిలో నడిచిన వారికి సమస్త శరీర బాధలు తొలగునని వారి ప్రగాఢ నమ్మకం. వీరభద్రుడు కైలాసంనకు క్షేత్ర పాలకుడు కావున భద్రున్ని దర్శించడం వలన బ్రహ్మ రాక్షస, యక్ష, యమదూత, శాకిని, సర్ప, శ్వాస, జ్వరాది, నరఘోష, శతృఘోషలు పలు ఉపద్రవాలనుండి విముక్తి పొందవచ్చునని చెప్పబడుచున్నది. భద్రకాళిని దర్శించడం వలన రోగబాధలు, రుణ బాధలు కూడా మాయమవుతాయని భక్తుల నమ్మకమని తెలిపారు.

# లయన్స్ హంగర్ సర్వీస్ ముగింపు వేడుకలు.

## సహాకారానికి సన్మానం. - లాంగ్ లీవ్ లైనిజం .- 792 రోజులుగా వీల్స్ ఆన్ మీల్స్.

**సత్తుపల్లి/జనవరి 12(జర్నలిస్ట్ వార్త);**
పేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా సతుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన హంగర్ సర్వీస్ వారోత్సవం ఆదివారంతో ముగిసింది.
ఈ సందర్భంగా సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద హంగర్ సర్వీస్ ముగింపు కార్యక్రమం జరిగింది.





**సహకారానికి సత్కారం**
నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయం గా వారం పాటు చేపట్టిన హంగర్ వారోత్సవం విజయ వంతం కావటానికి సహకరించిన సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు తో పాటు పట్టణానికి చెందిన రాంబాబు, మిద్దె శ్రీను, రహ్మద్ పాషా , వాహిద్, సన్నీ లను సత్కరించారు.

**792 రోజులుగా వీల్స్ ఆన్ మీల్స్**
వృద్ధులు, యాచకులు, పేదలకు ఉదయం పూట అల్పాహారం అందించేందుకు చేపట్టిన వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమం ఆదివారం నాటికి 792 రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వాస్పత్రి , బస్టాండ్ సెంటర్ లో గత 792 రోజులుగా క్రమం తప్పకుండా అల్పాహారం అందిస్తున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులుతో పాటు పట్టణం లోని దాతలు ఇందుకు సహకరిస్తున్నారు.

**ఈ సేవలు నిరంతరం**
ప్రజలకు సేవలందించడం లో రాష్ట్రంలో సత్తుపల్లి లయన్స్ క్లబ్ అగ్రస్థానంలో ఉందని క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఉచిత అంబులెన్స్ సౌకర్యం , నేత్రదానం, హెల్త్ క్యాంప్స్ తదితర సేవలు నిరంతం కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకరరెడ్డి, దారా కృష్ణారావు, గంద్ర సోమిరెడ్డి, కొత్తూరు ప్రభాకర్ రావు, పెనుగొండ రమేష్, గంద్ర సోమిరెడ్డి , వెల్ది జగన్ మోహన్ రావు,రమణ,సలీం ,
గార్లపాటి సత్యనారాయణ ,,కేశవరావు ,చల్లగుండ్ల అప్పారావు, మందపాటి చెన్నారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**వర్ధన్నపేట/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):** ఇల్లంద గ్రామంలో జనజాగృతి వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయిబాబు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ లెనిన్ పాల్గొని వివేకానందుడి సేవలను స్మరించుకున్నారు. యువత స్వామి వివేకానంద ఆదర్శాలు, అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి అమానుషం

**బ్రాహ్మణ అగ్రకుల అహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం -దోషులను తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేయాలి**

**ఉన్నతాధికారుల, రాజకీయ అండదండలతో కేసు నీరు గార్చే ప్రయత్నం**

**డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాశీకాల యాదగిరి**

**నర్సంపేట/జనవరి12(జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట మండలం లోని మాదన్నపేటకు చెందిన దళిత మహిళ పరికి జోష్న తన ఫిషరీస్ ఆఫీసులో విధులు నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగిస్తూ ఆమేపై దాడి చేసి కొట్టిన బ్రాహ్మణ అగ్రకులస్తురాలు గుండారపు చైతన్య పై చట్టరీత్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, దళిత మహిళ తనతో సమానంగా ఆఫీసులో విధులు నిర్వహించడాన్ని జీర్ణించుకోలేని అగ్రకుల అహంకారి దళిత మహిళలపై దాడి చేసి కొట్టడం సహించారాని నేరమని, ఆఫీసులో ఎవరి విధులు వారు నిర్వసించాలి, సక్రమంగా విధులు నిర్వహించని వారిపై ఉన్నతాధికారులకు తగు సమాచారం కంప్లైంట్ చేయాలి, భౌతికదాడి చేయాల్సిన అవసరం మేమిటని, స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాల అవుతున్న మనదేశంలో అగ్రకుల బ్రాహ్మణ మనువాద ఆలోచనలు, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో తోటి మనుషులకు సమానత్వం ఇవ్వలేని పరిస్థితులు, మనిషిని మనిషిని గా చూసే పరిస్థితి లేదు, సదరు అగ్రకుల మహిళలకు ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు అధికంగా ఉండడం వలన కేసును నీరుగార్చి దళిత మహిళలకు అన్యాయం చేయాలనే యోచనలో పోలీస్ అధికారులు ప్రయత్నిస్తున్నారు, యిట్టి కేసు పై ఉన్నతాధికారులు,స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారించి దళిత మహిళకు న్యాయం చేసి, ఇలాంటి భౌతిక దాడులు, కులాహంకార అంటరాని వ్యవస్థలు, కుల వివక్షతలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, అట్టి దోషలను శిక్షించినట్లయితే జిల్లా వ్యాప్తంగా దశలవారీగా రాస్తారోకులు,నిరసనలు, ర్యాలీలు చేస్తామని, అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, భాస్కర్, ప్రసాద్, రఘు,అఖిల్,తిలక్, పసునూరి ప్రేమ్ కుమార్, ప్రణయ్, మైదశీ డేవిడ్, సిద్ధు,ఉదయ్, సలహాదారులు సూర్యారావు తదితరులు హాజరై తీవ్రంగా ఖండిస్తూ డిమాండ్ చేశారు.



## హెచ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మసాగర్ సర్పంచ్



**హనుమకొండ బ్యూరో ధర్మసాగర్ 12 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామ మేజర్ పంచాయతీ సర్పంచ్ మాచర్ల ఏలియా జ్యోతి సోమవారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్‌హెచ్‌ఓకు వివరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను నిరంతరం కొనసాగించాలని కోరారు. ప్రజల భద్రతే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేస్తోందని తెలిపారు.
దీనికి స్పందించిన ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ రావు గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతోందన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిఘాను మరింత బలోపేతం చేస్తామని భరోసా ఇచ్చారు.

# మాయమాటలతో మహిళపై మోసం, దాడి

## ధర్మసాగర్‌లో కేసు నమోదు



**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్, జనవరి 12 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన ఓ మహిళపై మాయమాటలు చెప్పి సహజీవనం చేసి, నగదు మరియు బంగారం తీసుకుని, కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం దేవునూర్ గ్రామానికి చెందిన రామ సందెల (45) అనే మహిళ గత కొంతకాలంగా నిందితుడి మాయమాటలకు లోనై సహజీవనం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె నుంచి సుమారు నాలుగు లక్షల రూపాయలు నగదు, మూడు తులాల బంగారం తీసుకున్నట్లు ఆరోపించారు. అనంతరం కులం పేరుతో దూషిస్తూ, సంబంధం లేదంటూ ఆమెపై దాడి చేసినట్లు బాధితురాలు పేర్కొన్నారు. ఈ ఘటన ఈ నెల 11న ఉదయం 7 గంటల ప్రాంతంలో జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా మోసం, దాడి తదితర నేరాల కింద కేసు నమోదు చేసి, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అణచివేత నిరోధక చట్టం ప్రకారం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మసాగర్ పోలీసులు తెలిపారు.


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
1. District Warangal P.S. Dharmasagar Year 2026 FIR No. 8/2026 Date 12-01-2026
2. Acts & Section(s): 69,296(b),115(2) r/w 3(5) BNS, 3(1)(r)(s),3(2)(v) SC ST POA ACT 2015,
3. a) Occurrence of Offence: Day Sunday Date & Time From
Date & Time To 11-01-2026 07:00:00 Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 12-01-2026 19:00
General Diary Reference: Entry No 15 Date & Time 12-01-2026 19:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 5 KM, West Beat No. 1
b) Address Place Devunoor Area/Mandal Dharmasagar Street/Village Devunoor
City/District HANUMAKONDA State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Rama Sandela
b) Father's /Husband's Name Raju
c) Date/Year of Birth Age 45 Years
d) Nationality India e) Caste Madiga
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Labourer Mobile No. 8523837064
h) Address House No Devunoor Area/Mandal Dharmasagar Street/Village Devunoor
City/District HANUMAKONDA State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Sampath Mirala
b) Father's /Husband's Name Yakkaiah

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం

## లక్షలు ఖర్చు అవసరం లేదు : హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి






**వర్ధన్నపేట/జనవరి12 (జర్నలిస్ట్ వార్త):**
నాణ్యమైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరుగులు తీయాల్సిన అవసరం లేదని, వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉన్నాయని వర్ధన్నపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి స్పష్టం చేశారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన జోగుల సంపత్, అనూష దంపతులు ప్రసవం కోసం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగా, సురక్షితంగా మూడు కిలోల బరువుతో పండంటి శిశువుకు జన్మనిచ్చారు. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిన వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన జోగుల సంపత్ అనూష దంపతులు, నాణ్యమైన వైద్యం, సిబ్బంది సేవాభావం తమను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు లభించడం సంతోషకరమన్నారు.



ఈ సందర్భంగా సూపర్ డెంట్ డాక్టర్ నరసింహస్వామి మాట్లాడుతూ వైద్యం పేరుతో అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బులు వెచ్చించవద్దని, ప్రజలంతా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రసవ సేవలతో పాటు అన్ని రకాల వైద్య విభాగాలకు సంబంధించిన సేవలు, అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలోనే ప్రసవాల విషయంలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. మెరుగైన సేవలందించినందుకు ఆసుపత్రికి పలు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందుకున్న చరిత్ర ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులతో పోలిస్తే, గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు మరింత మెరుగ్గా అందుతున్నాయని ప్రజలే బహిరంగంగా చెబుతున్నారని వెల్లడించారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.





